www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 12 సెప్టెంబర్ 2023
5
చిత్తూరు

గంగమ్మకు 'టీటీడీ సారె'

ప్రజాశక్తి- నగరి : నగరి గంగమ్మ జాతరకు టీటీడీ సారె మంజూరైంది. ఈ మేరకు ఈనెల 5వ తేదీన ఆర్వోసి నెంబరు 12021(73)/52/2023 మేరకు టీటీడీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ అధికారి సి.గుణభూషణ రెడ్డి నుంచి ఆదేశాలు అందాయి. టీటీడీ సారెను గంగమ్మకు అందించాలన్న గ్రామపెద్దలు, జాతర నిర్వాహకుల కోరికను మంత్రి ఆర్కేరోజా వారం రోజుల్లో పరిష్కరించారు. దీంతో జాతర నిర్వాహకులు మంజూరైన సారెను అందుకునే ప్రక్రియలో భాగంగా సంబంధిత వివరాలతో టీటీడీ అధికారులను సోమవారం వెళ్లి కలవడం జరిగింది. ఈనెల 12,13 తేదీల్లో జరిగే గంగ జాతరలోనే టీటీడీ సారెం అందనుంది. శ్రీవారి కానుకలను గంగజాతరకు అందించినందుకు మంత్రికి జాతర నిర్వాహకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

అరెస్టుల మధ్య టిడిపి
బంద్ భగ్నం

చిత్తూరులో..

పెద్దపంజాణిలో గుండెపోటుతో టిడిపి కార్యకర్త మృతి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ, జనసేన చేపట్టిన బంద్ జిల్లాలో భగ్నం అయ్యింది. బంద్‌కు అడుగడుగునా పోలీసులు అవరోధాలు కల్పించారు. బంద్‌ను విఫలం చేయాలని ప్రయత్నం చేశారు. బంద్‌ను పర్యవేక్షిస్తున్న నాయకులు, కార్యకర్తలను అడ్డుకొని పోలీస్ స్టేషన్లకు తరలించారు. ముందు జాగ్రత్తగా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులను హౌస్‌అరెస్టు చేశారు. వారు బయటకు రాకుండా గట్టిచర్యలు తీసుకున్నారు. చిత్తూరులో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్‌లను పోలీసులు ఇళ్లలో నిర్బంధించారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజీ బంద్‌ను పర్యవేక్షణ చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం తోపులాట జరిగింది. దీంతో పోలీసులు బలవంతంగా కాజూరు బాలాజీని అరెస్టు చేశారు. పూతలపట్టులో ప్రశాంతంగా బంద్ నిర్వహిస్తున్న నియోజకవర్గ ఇన్చార్జ్ మురళీమోహన్, నాయకులు దొరబాబు, చంద్రమౌళి తదితరులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కుప్పంలో ఉదయం నుంచే పోలీసులు బలవంతంగా విఫలం చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. బలవంతంగా పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్‌ను అడ్డుకున్నారు. ఒక దశలో శ్రీకాంత్‌కు పోలీసులకు తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. టీడీపీ అధిష్టానం బంద్‌కు పిలుపునివ్వగా చిత్తూరు జిల్లాలో స్వచ్ఛందగా బంద్ పాటించారు. జాతీయ రహదారిలోని దుకాణాలు బోసిపోయాయి. తెలుగు తమ్ముళ్లను ఎక్కడిక్కడే పోలీసులు అరెస్టులపర్వం కొనసాగించారు. జాతీయ రహదారుల్లో వాహనాలు వెళ్లకుండా తెలుగుతమ్ముళ్ల టైర్లుకు నిప్పు పెట్టి, సిఎం డౌన్.. డౌన్ అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు అక్రమఅరెస్టుకు నిరసనగా టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో ద్విచక్ర వాహనాలపై జాతీయ రహదారుల్లో ర్యాలీ చేపట్టారు. చంద్రబాబు అరెస్టు వార్త విని తట్టుకోలేక పెద్దపంజాణి మండలం కత్తెరపల్లికి చెందిన శంకరప్ప గుండెపోటు మరణించారు.

కుప్పంలో మాత్రం నిరసన ఉద్రిక్తంగా మారింది.

పలమనేరులో..

స్వచ్ఛందంగా తెలుగు తమ్ముళ్ల బంద్ కొనసాగిస్తుంటే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, తమ్ముళ్లలకు కొద్దీసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ఈవాగ్వాదంలో కంచర్ల శ్రీకాంత్ పోలీసులకు దీటైన సమాధానం చెప్పడంతో బంద్ కొనసాగింది. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసారంటూ రోడ్లపై టీడీపీ, జనసేనా, వామపక్షాలు ముందుకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. బంగారుపాళ్యం, పలమనేరు, యాదమరితో పాటు పలుచోట్ల తెలుగు తమ్ముళ్లను ఉదయాన్నే పోలీసులు అరెస్టులు చేసి స్థానిక పొలీస్‌స్టేషన్లకు తరలించారు. మండలంలో 144 సెక్షన్ ఉందని, బంద్ పాటించకూడదని,

చిత్తూరులో కాజూరు బాలాజీ అరెస్టు

కుప్పంలో రోడ్డుపై పడుకుని ఎమ్మెల్సీ శ్రీకాంత్ నిరసన

పూతలపట్టులో టిడిపి నాయకుల అరెస్టు

టిడిపి బంద్‌ను పోలీసులు నిర్వీర్యం చేశారు. కానీ ఎట్టకేలకు కుప్పం, పలమనేరు, బైరెడ్డిపల్లి, వీకోట మండలాల్లో బంద్ పాటించారు. రోడ్డుపై బైఠాయించి, తమ అధినేతను అక్రమంగా అరెస్ట్ చేసారంటూ తెలుగు తమ్ముళ్లు మండి పడ్డారు. పూతలపట్టులో తెలుగుదేశం శ్రేణులు ప్రశాంతంగా బంద్ చేస్తుంటే, హైవే పై ఆగి ఉన్న బస్ అద్దాలను గుర్తు తెలియని వ్యక్తులు పగలకొట్టి పరారయ్యారు. ఇందుకు తెలుగుదేశం పార్టీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్‌ను, ఆయనతో పాటు పూతలపట్టు మండల అధ్యక్షుడు దొరబాబు చౌదరి, మరి కొంతమంది నాయకుల్ని అదుపులోకి తీసుకుని పూతలపట్టు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పూతలపట్టు స్టేషన్లో ఉన్నటువంటి ఇన్చార్జిని, మండల అధ్యక్షులు దొరబాబు చౌదరిని, మాజీ మండల అధ్యక్షులు చంద్రమౌళిని కాంతారావుని, మిగిలిన నాయకులను చిత్తూరుకు తరలించారు.

35 మంది టిడిపి, జనసేన నేతల అరెస్టు

గంగాధరనెల్లూరు: చంద్రబాబు నాయుడును రిమాండ్‌కు తరలించిన కారణంగా సోమవారం బంద్‌లో పాల్గొన్న మండలంలోని 35 మంది టిడిపి, జనసేన నేతలను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు. అరెస్టు అయిన వారిలో కష్ణం నాయుడు, శ్రీధర్ యాదవ్, ప్రకాష్ నాయుడు, సుబ్రహ్మణ్యం, జ్యోతి యాదవ్, తదితరులు ఉన్నారు. అలాగే ఠాణా చెక్‌పోస్ట్ టీడీపీ మహిళా జిల్లా అధ్యక్షురాలు అరుణ, లోకమ్మ, సుధాకర్ నాయుడు ఆర్టీసీ బస్సులను నిలిపేసి బంద్ నిర్వహించారు. వారిని పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు.


కార్వేటినగరంలో..

గంగవరం: చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మండలంలోని మదనపల్లిరోడ్డుపై టీడీపీ నాయకులు బైఠాయించి నిరసన తెలిపారు. రోడ్డుపై టైర్లను అంటించి వాహనాలను నిలిపివేశారు. సుమారు గంటసేపు వాహనాలు రాకపోకలు అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న గంగవరం సిఐ అశోక్ కుమార్ నిరసనకారులను అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. మండలపార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, వెంకట రమణారెడ్డి, ఆనంద్, చిట్టి, వెంకటేష్, రహీం, గిరిధర్ గోపాల్, భరత్, యుగంధర్ నాయుడు పాల్గొన్నారు

ఎస్ఆర్ పురం: ఎస్ఆర్‌పురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గంధంనేని జయశంకర్ నాయుడు నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో సోమవారం ప్రశాంతంగా బంద్ నిర్వహించారు. పుల్లూరు క్రాస్ చిత్తూరు- పుత్తూరు జాతీయ రహదారిపై టైర్లకు నిప్పట్టించి నిరసన తెలపడంతో ఆరు మందిని పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

పలమనేరు: మండలంలో టిడిపి ముఖ్య నాయకులను ముందస్తుగా హౌస్ అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బంద్ ప్రభావం ఎక్కడా కన్పించలేదు. ముందస్తుగా ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఆర్‌బిసి కుట్టి, గిరిబాబు, నాగరాజు, ఖాజా పీర్, మదన్మోహన్ నాగరాజ రెడ్డి పాల్గొన్నారు.

కార్వేటినగరం: బంద్ నేపథ్యంలో టిడిపి, జనసేన నాయకులను పోలీసులు అరెస్టు చేసి సేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ థామస్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని, మచ్చలేని నాయకుడిని అక్రమ కేసులు పెట్టడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రంలో రాక్షసపాలన తలపిస్తుందని, ప్రజలు అన్ని చూస్తున్నారని అన్నారు. జనసేన ఇంచార్జి పొన్న యుగంధర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అన్యాయంగా అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. టిడిపి పార్టీకి జనసేన పూర్తి సంఘీభావం, మద్దతు తెలుపుతున్నామని అన్నారు. అరెస్టు అయిన వారిలో ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, నాగేశ్వరరాజు, కిషన్ చంద్, మోహన్ మురళి, గుండయ్య, హేమంత్‌రెడ్డి, సోమశేఖర్ యాదవ్, సందని, జగన్నాథం, జనసైనికులు రాఘవ, శోభన్ బాబు ఉన్నారు.

వెదురుకుప్పం: చంద్రబాబును రిమాండ్‌కు తరలించిన నేపథ్యంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వారివారి పంచాయతీలో బంద్ నిర్వహించారు. కాగా వెదురుకుప్పంలో క్లస్టర్ ఇంఛార్జి మోహన్ మురళీ ఒక్కడే స్వయంగా అన్ని షాపులు మూయించి బంద్‌ను నిర్వహించారు.

నగరి: నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ చాలా దారుణమని చిత్తూరు పార్లమెంట్ టిఎన్టియుసి అధికార ప్రతినిధి జ్యోతినాయుడు అన్నారు. సోమవారం నగరి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటి వద్దనే మౌన పోరాటం చేస్తూ నల్ల రిబ్బన్లు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు. టీడీపీ సీనియర్ నాయకులు గుణశేఖర్, చిన్నింటి వేంకటశ్, ఎస్ఎస్.కుమార్, వెంకటముని, చిట్టి వెంకటేష్, ఎల్‌టిఎస్.రాజా, సుందర్ రాజ్, సోము, తులసి పాల్గొన్నారు.

రోజాకి మానవత్వ లేదా?: మీరా నేతాజీ

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేస్తే శునకానందం పొందుతున్న మంత్రి రోజాకి మానవత్వ లేదా విలేకరుల సమావేశంలో రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఆర్.మీరా నేతాజీ ప్రశ్నించారు. ఆమె మాట్లాడుతూ చంద్రబాబును అరెస్టు చేశారని కేక్‌లు కట్ చేసి, టపాసులు కలుస్తూ శునకానందం పొందుతున్నారని, జగన్ మోహన్‌రెడ్డి బెయిల్‌పై ఉన్నారని మరచిపోయారా అని ఎద్దేవా చేశారు.

నిరసన ప్రజాస్వామ్య హక్కు

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

చిత్తూరుఅర్బన్: నిరసన ప్రజాస్వామిక హక్కు, టిడిపిపై ఈ నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా సోమవారం తెలుగుదేశం ఇచ్చిన రాష్ట్ర బంద్ సందర్భంగా అనేకచోట్ల టిడిపి నాయకుల్ని పోలీసులు అరెస్టు చేయడం, పలువురిని గృహనిర్బంధంలో ఉంచడం దారుణం, శాంతియుత నిరసనలపై నిర్బంధం ప్రయోగించడం అమానుషం. అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలి.

చంద్రబాబు అరెస్టు తట్టుకోలేక ఆగిన గుండె

పెద్దపంజాణి: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును టీవీలో చూస్తూ తట్టుకోలేక ఓ తెలుగుదేశం పార్టీ అభిమాని గుండె ఆగిన సంఘటన పెద్దపంజాణి మండలంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. మండలంలోని మాదనంపల్లి పంచాయతీ కత్తర్లపల్లికి చెందిన శంకరప్ప (50) తెలుగుదేశం పార్టీకి వీరాభిమాని. గత రెండు రోజులుగా చంద్రబాబు అరెస్టుపై జరిగిన నాటకీయ పరిణామాల మధ్య తీవ్ర ఆవేదనకులోనై ఆయన ఆదివారం రాత్రి చంద్రబాబు అరెస్టును టీవీలో వీక్షిస్తూ గుండెపోటుకు గురయ్యాడు. దీంతో కుటుంబసభ్యులు ఆయన్ను పుంగనూరు ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శంకరప్ప మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. శంకరప్ప మతి పట్ల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం శంకరప్ప మృతదేహంపై పార్టీ జెండాను కప్పి నివాళి అర్పించారు. తెలుగు యువత అధ్యక్షులు నాగిరెడ్డి, గణపతి, వెంకటరమణ, నాగరాజ ఉన్నారు. అలాగే పలమనేరు మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి సానుభూతిని తెలిపి వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

'స్పందన'కు 129 అర్జీలు

స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న జెసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌తో కలిసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 129 అర్జీలు రాగా ఇందులో రెవెన్యూశాఖకు సంబంధించి 89, మండల లెవెల్ కో-ఆర్డినేటర్ కమిటీ 6, డిసిఓ 1, జిల్లా పంచాయతీ 1, జిల్లా విద్యాశాఖ 1, మండల ప్రజాపరిషత్, ఐరాల1, నగర పాలక సంస్థ 1, ఇరిగేషన్‌శాఖ 1, పోలీసు శాఖ 2, డ్వామా 1, స్కిల్ డెవలప్మెంట్ 1, పంచాయతీ రాజ్ 2, ఐసిడిఎస్ 1, ఎపిఎస్ పిడిసిఎల్ 1, సర్వేశాఖ 4, డిటిసి 1, సర్వశిక్ష అభియాన్ 1, హౌసింగ్ శాఖ 2, పెన్షన్, రేషన్ కార్డులు, ఇతరులు 12, అర్జీలు రావడం జరిగిందని తెలిపారు.

వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి : కమిషనర్


అర్జీలు స్వీకరిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన కార్యక్రమంలో అందే వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా గతవారం అందిన వినతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్పందనలో అందే వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ప్రజారోగ్య విభాగంకు సంబంధించి రెండు వినతులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ గోమతి, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'స్పందన'కు15 ఫిర్యాదులు

అర్జీలు స్వీకరిస్తున్న అడిషనల్ ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 15 ఫిర్యాదులను స్వీకరించిన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ సుధాకర్ ఎస్ఐబి అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మి నేరుగా ప్రజల నుంచి స్వీకరించారు. జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి ఆదేశానుసారం స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా అడిషనల్ ఎస్పీ ఆదేశించారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ అడిషనల్ ఎస్పీలు బాధితుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మొత్తం 15 ఫిర్యాదులు అందాయని తెలిపారు. కుటుంబ తగాదాలు 1, ఇంటి తగాదాలు 3, భూ తగాదాలు 4, ఆస్తి తగాదాలు 2, దారి తగాదాలు 1, డబ్బు తగాదాలు 2, పోలీస్ సేవలు 2.

నిర్ణీత గడువు లోపు
స్పందన అర్జీలను పరిష్కరించండి: కలెక్టర్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను నిర్ణీత గడువు లోపల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలిసి జగనన్నకు చెబుదాం, స్పందన, రీసర్వే సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్‌లో ఎంపీడీఓలతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులందరూ ప్రత్యేక దష్టిపెట్టి పనిచేయాలన్నారు. జిల్లాస్థాయిలో జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమంతోపాటు మండల స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి వారంలో రెండు రోజులు బుధ, శుక్ర వారాలలో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమ నిర్వహణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటికే జిల్లాలో ఈనెల 8న ఐరాల మండలంలో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈనెల 13న సోమల మండలంలో జగనన్నకు చెబుదాం మండలస్థాయి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ సచివాలయాల్లో పౌరసేవల నిమిత్తం చెల్లించిన రుసుమును డిజిటల్ అసిస్టెంట్లు సంబంధిత బ్యాంకు ఖాతాలకు 24గంటల లోపల జమచేయాలని, జమ చేయని డిజిటల్ అసిస్టెంట్లపై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. 100 శాతం రుసుం సంబంధింత బ్యాంక్ ఖాతాలకు జమ కావాలన్నారు. రీసర్వేకి సంబంధించి ఫేజ్-2లో 91 గ్రామాలలో స్టోన్‌ప్లాంటేషన్ నిమిత్తం 1,03,863 స్టోన్స్ జిల్లాకు అందగా 73,534 స్టోన్స్ ప్లాంటేషన్ చేయడం జరిగిందని, 60 గ్రామాలలో స్టోన్ ప్లాంటేషన్ పూర్తికాగా 31 గ్రామాలలో జరుగుతున్నదని ఇంకను 30,329 స్టోన్స్ ప్లాంటేషన్ కావలసి ఉన్నదన్నారు. జీడినెల్లూరు, గుడిపాల, యాదమర్రి, ఎస్ఆర్.పురం, తవణంపల్లి, బంగారుపాలెం మండలాలలో ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి అయిన స్టోన్ ప్లాంటేషన్ పెండింగ్‌లో కలదని ఈ మండలాల్లో ఈ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఫేస్-3 కింద ఏడు మండలాలలో 12 గ్రామాలలో స్టోన్ ప్లాంటేషన్ చేయవలసి ఉన్నదని ఈప్రక్రియను త్వరితగతిన చేపట్టి పూర్తి చేసేందుకు తహసీల్దార్, సర్వే అధికారులు సమన్వయం చేసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, పిఆర్ ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈలు చంద్రశేఖర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, శంకర్ బాబు, హౌసింగ్, డిఆర్‌డిఎ, డ్వామా పిడిలు పద్మనాభం, తులసి, గంగాభవాని, డీఎస్ఓ శంకరన్, వ్యవసాయ ఉద్యానవన, పశుసంవర్ధక శాఖల అధికారులు మురళీ కష్ణ, మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మి, డిపిఓ లక్ష్మి, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ చిన్నారెడ్డి పాల్గొన్నారు.

నాటు బాంబుల కలకలం

వరి పొలంలో నాటు బాంబుల కోసం సోదాలు చేస్తున్న బాంబ్‌స్క్వాడ్

ప్రజాశక్తి- నగరి: మండలంలోని నగరి రైల్వేస్టేషన్ నుంచి తెరణి గ్రామానికి వెళ్లే మార్గంలో వ్యవసాయ పొలంలో నాటుబాంబులు ఉన్న ఘటన గ్రామంలో కలకలం రేగింది. తమిళనాడు నుంచి వచ్చిన బాంబ్‌స్క్వాడ్ నాలుగు బాంబులను స్వాధీనం చేసుకోవడంతో గ్రామస్థులు, రైతులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 5వ తేదీన చెన్నై నరసపేట సమీపం గల తిరుమయిసైకు చెందిన ఎబినేషర్ అనే రౌడీ షీటర్‌ను శ్రీపెరంబదూర్ సమీపం నాటు బాంబు వేసి గుర్తు తెలియని వ్యక్తులు హతమార్చారు. ఈ కేసులో ముద్దాయిలు ఇచ్చిన సమాచారం మేరకు నగరి మండలం తెరణి గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న పొలాల్లో నాలుగు నాటు బాంబులు పడేసినట్లు తెలిసింది. దీంతో సోమవారం నగరి పోలీసుల సాయంతో తెరణి గ్రామంలో బాంబులు పడేసిన పొలాల వద్దకు సంబందిత ముద్దాయితో పాటు తమిళనాడు పోలీసులు బాంబ్ స్క్వాడ్‌తో పాటు చేరుకున్నారు. వరి సాగులో ఉన్న పొలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్న నాలుగు నాటు బాంబులను జాగ్రత్తగా స్వాధీనం చేసుకున్నారు. స్థానిక వీఆర్వో, పోలీసుల సమ్మతితో అక్కడి నుంచి వాటిని తీసుకెళ్లారు.

కలకలం రేపిన సంఘటన

ముందస్తు హెచ్చరికగా ఉదయమే పోలీసులు బాంబులు పడేసినట్లు చెప్పిన పొలాల వద్దకు చేరుకోవడంతో గ్రామస్థులకు బాంబులున్న సంగతి తెలియవచ్చింది. దీంతో గ్రామస్థుల్లో ఆందోళన మొదలైంది. పొలాల వద్దకు చేరుకొని దూరంగా నిలబడి బాంబులున్నట్లు చెప్పడం నిజమో, కాదో అన్న సందేహంతో చూస్తూ ఉండిపోయారు. ముద్దాయితో పాటు వచ్చిన తమిళనాడు పోలీసులు మాజీ సర్పంచ్, రైతు పండేరి పొలంలోకి దిగి గాలించి నాలుగు నాటు బాంబులు స్వాధీనం చేసుకోవడంతో నివ్వెరపోయారు. పంటకోతల సమయంలో గానీ, కోత అనంతరం ట్రాక్టరుతో దున్నే సమయంలో గానీ పేలివుంటే తమ పరిస్థితి ఏమయ్యేదంటూ భయాందోళనకు గురయ్యారు. ఇక బాంబులు ఏవీ లేవని పోలీసులు తెలపడంతో ఊపిరి పీల్చుకున్నారు.

పొలంలో నాటు బాంబులు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి

మంత్రి పెద్దిరెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి- పులిచెర్ల : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. పులిచెర్ల మండలం కావేటిగారిపల్లె పంచాయతీలోని శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో రూ.4.99కోట్ల నిధులతో చేపట్టనున్న తారురోడ్డు నిర్మాణం పనులకు సోమవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం పోశంవారిపల్లి నుంచి పచ్చారాకులమిట్ట వరకు సీసీరోడ్డు నిర్మాణం చేపట్టేందుకు భూమిపూజ నిర్వహించారు. పోశంవారిపల్లిలో ఇటీవల గుండెపోటుతో మతి చెందిన సురేష్‌రెడ్డి కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. కొత్తపేట నుంచి మంగళంపేటకు వెళ్లే మార్గంలో భోదామత గిరిపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మాజీ సభ్యులు పోకల అశోక్ కుమార్, జడ్పిటిసి సభ్యులు మురళీధర్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జిల్లా ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

విజయానంద రెడ్డి దాతత్వం
ఆటో డ్రైవర్లకు యూనిఫాం పంపిణీ

చిత్తూరులో..

చిత్తూరుఅర్బన్: రాజంపేట పార్లమెంటు సభ్యులు పార్లమెంట్ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదిన పురస్కరించుకొని చిత్తూరు నగరంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర వైస్‌చైర్మన్ విజయానంద రెడ్డి భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టారు. సోమవారం పివికేఎన్ మైదానంలో జరిగిన ఆటోనేస్తం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని దాదాపు 3,000 మందికి ఆటో డ్రైవర్లు, లగేజీ ఆటో డ్రైవర్లు, గూడ్స్ వాహనాలు డ్రైవర్లకు కానుకలు అందజేశారు. ఒక్కో ఆటో డ్రైవర్‌కు నాలుగు షర్టులు వాటిని కుట్టించుకోవడానికి టైలర్ చార్జీలు కింద రూ.1000 చొప్పున అందజేశారు. దాదాపు కోటి రూపాయలకు పైనే కానుకలను ఆటో డ్రైవర్లకు ఉచితంగా అందజేశారు.

బంగారుపాళ్యం: రాష్ట్ర అభివృద్ధికి పనిచేస్తున్న వ్యక్తి లోక్‌సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డిని మిథున్‌రెడ్డి అని పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు అన్నారు. సోమవారం మిథున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర పాలఎకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా, పాలకూర రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యంలో..

రొంపిచెర్ల: పార్లమెంటు ప్యానెల్ స్పీకర్, రాజంపేట ఎంపీ. పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి ట్రస్ట్ మరియు కుంచ ప్రభావతమ్మ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని జడ్పిటిసి రెడ్డిశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. పెద్దఎత్తున వైఎస్ఆర్సిపి కార్యకర్తలు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు.

రొంపిచెర్లలో..

ఎస్‌విఆర్ఆర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ హరిత, వైస్ ఎంపీపీ విజయ శేఖర్ బాబు, సర్పంచులు ఇబ్రహీం ఖాన్, నాగిరెడ్డి, ఆన్సర్ బాష, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: లోక్‌సభ ప్యానెల్ స్పీకర్, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి46వ జన్మదిన సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కష్ణమూర్తి ఎంపీపీ ఎం.రెడ్డప్ప వీరి ఆధ్వర్యంలో పిఎల్ఆర్ క్యాంటీన్‌లో సోమవారం అన్నదానం చేశారు. అనంతరం కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్‌పర్సన్ మొగసాల రెడ్డమ్మ కృష్ణమూర్తి, రాజంపేట నియోజకవర్గ పరిశీలకులు మొగసాల కృష్ణమూర్తి, ఎంపిపి మొగసాల రెడ్డప్ప, వైస్ ఎంపిపిలు రూప జయకుమార్, నారాయణస్వామి, మండలంలోని సర్పంచులు పాల్గొన్నారు.


బైరెడ్డిపల్లిలో..

కార్వేటినగరం: మంచికి మారుపేరుగా యువత ఆదర్శంగా నిలుస్తున్న రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఎంపీపీ లతబాలాజీ, మండల పార్టీ మాజీ కన్వీనర్, మేజర్ పంచాయతీ కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాస్ వద్ధాశ్రమంలోని వద్దులకు సోమవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పురంధర్, నాయకులు ధనశే ఖర్వర్మ, పురుషోత్తం రాజు,

పలమనేరులో..

సుబ్రమణ్యం, సర్వేశ్వర్, మురళీ కష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ అమీద్, శ్రీనివాసులు, మణి, జయకుమార్, జేజేలురెడ్డి, వరాలురెడ్డి, ధనశేఖర్ మొదలియార్, శేఖర్, రాస్ కోఆర్డినేటర్ ప్రకాష్ పలువురు పాల్గొన్నారు.

పలమనేరు: రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర మురళీకష్ణ అధ్యక్షతన మహిళా సంఘాల సభ్యులతో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించి అభినందనలు తెలిపారు.

సోమల: మండల కేంద్రమైన సోమల బస్టాండ్ కూడలిలో మిధున్ రెడ్డి జన్మదిన సందర్భంగా భారీ కేక్‌ను పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి కట్‌చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు.

కార్వేటినగరంలో..

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం ఆవులపల్లి పంచాయతీ కలమందల వారిపల్లె గ్రామానికి చెందిన ఆనంద అనే యువకుడు తన స్నేహితుడితో కలిసి ట్రాక్టర్‌లో వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ నుండి జారిపడి తీవ్రగాయాల పాలయ్యాడు. చికిత్స నిమిత్తం తిరుపతి రియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మతి చెందినట్లు మతుడి తండ్రి వీరభద్ర తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యువకుడి పై కత్తితో దాడి

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సదుం గ్రామ పంచాయతీలో కార్మికుడిగా పనిచేస్తున్న నాగేంద్ర అనే యువకుడిపై నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరిచినట్టు ఎస్సై మారుతి తెలిపారు. ఆదివారం రాత్రి నాగేంద్ర ద్విచక్ర వాహనంపై ఎర్రాతివారిపల్లె నుండి వస్తూ ఉండగా సిఎల్ఆర్సి భవనం సమీపంలో ద్విచక్ర వాహనాన్ని నలుగురు వ్యక్తులు అడ్డగించి నాగేంద్రను కత్తితో గాయపరిచినట్లు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వైద్యపరీక్షల నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్రగాయాలు

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలం శెట్టిపల్లి సమీపంలో క్రిష్ణగిరి-పలమనేరు బైపాస్ రోడ్డులో సోమవారం ఉదయం పాలు వ్యాన్ కొట్టడంతో కుప్పంకు చెందిన టిడిపి నాయకులు త్రీలోక్, లోకేష్‌లు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు పీఈఎస్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు.

వైయస్సార్ బీమా అందజేత

ప్రజాశక్తి- సోమల: సోమల పంచాయతీ గొల్లపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున అనే వ్యక్తి మూడు రోజుల క్రితం మృతి చెందాడు. ఈ క్రమంలో మతిని భార్యకు వైయస్సార్ బీమా కింద రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని ఎంపీపీ ఈశ్వరయ్య, వైస్‌ఎంపీపీ ప్రభాకర్, నాయకులు మోహన్, గంగాధర్, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సోమలలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమలలో నేడు జిల్లా కలెక్టర్, జిల్లాస్థాయి అధికారుల ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఉదయం 9.45 గంటలకు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు తప్పక హాజరుకావాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

అభివృద్ధికి ఆనవాళ్లు రహదారులే : టిటిడి ఛైర్మన్

తిరుపతి టౌన్ : ఏ ఊరైనా అభివద్ధి చెందాలంటె మెరుగైన రహదారుల నిర్మాణాలు చేపట్టడమేనని టీటీడీ ఛైర్మన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్, 50వ డివిజన్లో నూతనంగా నిర్మించిన నాలుగు సిమెంట్ రోడ్డులను సోమవారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె. బాబు, 22వ డివిజన్ కార్పొరేటర్ సునీత, 50వ డివిజన్ కార్పొరేటర్ బోకం అనిల్ కుమార్ పాల్గొన్నారు.

18న శ్రీనివాస సేతు ప్రారంభం : కమిషనర్

తిరుపతి టౌన్ : ఈనెల 18వ తేదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీనివాస సేతును ప్రారంభిస్తారని, ఏర్పాట్లు పక్కాగా ఉండాలని కమిషనర్ హరిత ఆదేశించారు. సోమవారం స్మార్ట్ సిటీ, పోలీస్, ఏ ఈ కామ్, ఆఫ్కాన్స్ ప్రతినిధులతో కమిషనర్ సమావేశమై సమీక్షించారు. 12న ట్రయల్‌రన్‌కు సిద్ధం చేయాలన్నారు. డిప్యూటీ కమిషనర్ చంద్రమౌలీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, ట్రాఫిక్ డిఎస్పీ నరసప్ప, ఏ ఈ కామ్ ప్రతినిధి బాలాజీ, ఆఫ్కాన్స్ ప్రతినిధి రంగస్వామి, మేనేజర్ చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.

ఎన్టీఆర్ ఆత్మ శాంతించింది : పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తెలుగుదేశం పార్టీ బంద్‌కు పిలుపు ఇస్తే చంద్రబాబు సొంత డెయిరీ హెరిటేజ్ కూడా మూతపడలేదని మంత్రి పెద్దిరెడ్డి ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని, ఇలాంటి కేసులు అన్నీ చాలా ఎదుర్కోవాలని అన్నారు. చంద్రబాబు అరెస్టుకు తాము సంతోషపడటం లేదని, ఎవరైనా సంతోషించారంటే అది ఎన్టీ రామారావు ఆత్మ మాత్రమేనని అన్నారు. చంద్రబాబు సొంత గ్రామంలోనూ షాపులు తెరచుకునే ఉన్నాయన్నారు. తిరుపతిలో విలేకరులతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.

యూనివర్శిటీల ఎస్ఎఫ్ఐ

స్టేట్ కన్వీనర్‌గా మాధవ్

ప్రజాశక్తి - క్యాంపస్

యూనివర్సిటీలలో కోర్సుల విలీనాన్ని ఆపాలని, అధ్యాపక పోస్టుల భర్తీలో రేషనలైజేషన్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ప్రసన్నకుమార్, అశోక్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర సదస్సులో పలు తీర్మానాలను ఆమోదించింది. యూనివర్సిటీల విద్యార్థులను ఏకం చేయడానికి కన్వీనింగ్ కమిటీని నియమించింది. రాష్ట్ర యూనివర్సిటీల కన్వీనర్‌గా మాధవ్ (శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం), కోకన్వీనర్‌లుగా ఎంఆర్ నాయక్ (యోగి వేమన), అన్విత్ (సెంట్రల్ యూనివర్సిటీ), ఆదిశేషు (నాగార్జున), కన్వీనింగ్ కమిటీ సభ్యులుగా 27 మందిని నియమించినట్లు తెలిపారు.

భవిష్యత్ హైబ్రిడ్ ఎలక్ట్రికల్ వాహనాలదే..!

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) భవిష్యత్తులో అత్యంత అవసరమైన హైబ్రిడ్ ఎలక్ట్రికల్ వెహికల్స్ ఉత్పాదకత మరింత పెరుగుతోందని, ఆ దిశగా ప్రభుత్వాలు తగిన నిధుల సహకారం పరిశోధనలకు వెచ్చిస్తున్నాయని ఎన్ఐటి తిరుచ్చి ప్రొఫెసర్ డాక్టర్ పి.రాజ తెలిపారు. సోమవారం తిరుపతి-కరకంబాడీ మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో హైబ్రిడ్ ఎలక్ట్రికల్ వెహికల్స్ బ్యాటరీ మేనేజ్మెంట్ సిస్టంపై విద్యార్థులకు ఆరు రోజుల వర్క్‌షాప్‌ను సోమవారం ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వాహనాల ఇంజినీరింగ్ నిపుణుల ఆవశ్యకత భవిష్యత్తులో మెండుగా ఉందన్నారు. సమన్వయ కర్తలుగా డాక్టర్ కే. కుమార్ , ఎలక్ట్రికల్ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మి దేవి ఉన్నారు.

అండర్ బ్రిడ్జి ఏర్పాటుకు రైల్వేశాఖ ఆమోదం

తిరుపతి టౌన్ : హీరోహోండా షోరూం ఎదురుగా ఉన్న రైల్వే క్రాసింగ్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్‌కు రైల్వే శాఖ ఆమోదం లభించింది. దీంతో 12.23 కోట్ల రూపాయల వ్యయంతో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ నిర్మాణం జరగనుంది. నగర వాసులకు ఎన్నో ఏళ్లుగా ఈ రైల్వే క్రాస్ పెద్ద సమస్యగా ఉండడంతో తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రత్యేక చొరవ తీసుకుని రైల్వే అధికారులతో చర్చించి మంజూరు చేసిన సందర్భంగా వారికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పేర్కొన్నారు.

ఎస్ఆర్ఎం ఫిజియోథెరపీ

విద్యార్థులకు గిన్నిస్ అవార్డు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

చెన్నైలోని ఎస్ఆర్ఎం మెడికల్ కాలేజీకి చెందిన ఫిజియోథెరపీ విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. ఫిజియో రన్ 2023లో ఎక్కువ మంది విద్యార్థులు టార్చ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని, ఎక్కువ మంది ఫ్లేమ్ టార్చ్‌ను వెలిగించినందుకు గిన్నిస్ రికార్డు లభించింది. దాదాపు 2350 కిలోమీటర్ల పాటు 80మంది విద్యార్థులు టార్చ్‌ను వెలిగించారు. 'గుడ్ హెల్త్-వెల్ బీయింగ్' అనే నినాదంతో రన్ ప్రారంభమయ్యిందని, మొదటగా టార్చ్‌ను హర్యానా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పరమజిత్ సింగ్ జస్వాల్ ఆగస్టు 30న వెలిగించారన్నారు. ఎస్ఆర్ఎం ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ ఏ.రవికుమార్ మాట్లాడుతూ సాధన ద్వారా ఏదైనా సాధించవచ్చునన్నారు. ఈసమావేశంలో టిఎస్.సురేష్, ఎస్.పొన్నుస్వామి, నితిన్, మధుసూదన్, నాగర్కర్, వీరగౌతమన్ పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యానికి పెద్దపీట: ఎంపిపి

ప్రజాశక్తి -కార్వేటినగరం: గ్రామాల్లో మెరుగైన పారిశుధ్యంకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపిపి లతాబాలాజీ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని టీవీఎం వీధిలో రూ.4లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి సర్పంచ్ ధనంయవర్మ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో మౌళిక వసతులు ఏర్పాటుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి మండల కేంద్రాన్ని దత్తకు తీసుకుని మరింత అభివద్ధి చేపడుతున్నారని గుర్తు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి వీధికి సీసీ రోడ్డుతో పాటు, డ్రైనేజీ నిర్మాణానికి అధికార ప్రభుత్వం కషి చేస్తోందని చెప్పారు, 2024 ఎన్నికల లోపే కార్వేటినగరం గ్రామాన్ని అభివద్ధిలో ఆదర్శంగా తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు. మండల మహిళా అధ్యక్షురాలు గిరిజ, వార్డు మెంబర్ రత్నంరెడ్డి, జేజేలురెడ్డి, ధనశేఖర్ వర్మ, వరాలురెడ్డి పలువురు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న ఎంపీపీ లతాబాలాజీ

గణితంలో సృజనాత్మక పెంచుకోవాలి

ప్రసాద్‌రావును సన్మానిస్తున్న అరుణ శివప్రసాద్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: గణితంలో సృజనాత్మక పెంచుకోవాలని గణిత వేగ గురవు ప్రసాద్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేగ గణితంపై విద్యార్థులకు శిక్షణా కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా ప్రసాద్‌రావు మాట్లాడుతూ వేదగణితం వలన విద్యార్థుల్లో సజనాత్మక శక్తిని పెంపొందించవచ్చని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక విద్యావిభాగం జిల్లా కన్వీనర్, గణితావధాని అరుణ శివప్రసాద్ మాట్లాడుతూ ప్రసాదరావు వద్ద శిక్షణ నేర్చుకున్నానని అందువలన పాఠశాలలో వేగ గణితం, గణిత ప్రజ్ఞాధారణ కార్యక్రమాలు చేపడుతున్నామని గణిత వేగ గురువు ప్రసాద్‌రావు పాఠశాల సందర్శించడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ప్రసాద్‌రావును ఘనంగా సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, సంజీవి, పిల్లారప్ప, ప్రేమకష్ణ, మోహన్‌రెడ్డి, సంపంగి, ధనశేఖర్, భారతి పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి : ఎంఈవో

ప్రజాశక్తి- పలమనేరు:

పలమనేరు రూరల్ మండలంలోని జల్లిపేట, ముడివారిపల్లి, కుర్మాయి పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి పి.లీలా రాణి సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డు, అకాడమిక్ స్టాండర్డ్‌ను పరిశీలించారు. ముడివారిపల్లి పాఠశాలలోని మధ్యాహ్న భోజనంను తనిఖీ చేశారు. వంట వాళ్లకు మెనూ ప్రకారం యథావిధిగా రుచికరంగా భోజనం వండాలని సూచించారు. అదేవిదంగా మండలంలోని అన్నీ పాఠశాలలు విద్యార్థుల అకాడమిక్ స్టాండర్డ్‌పై శ్రద్ధ తీసుకోవాలని, జగనన్న గోరుముద్ద మెనూ ప్రకారం రుచిగా వండే విధంగా ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

వైసిపి సంబరాలు

ప్రజాశక్తి- రొంపిచెర్ల: తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్ కేసులో 14రోజులు రిమాండ్ విధించడంపై రొంపిచెర్లలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి సలీంబాష ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచి ఆదివారం రాత్రి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సలీం బాష మాట్లాడుతూ కోర్టులను మేనేజ్ చేసి స్టేలు తీసుకునే చంద్రబాబుకు 14 రోజులు రిమాండ్‌కు పంపడంలో న్యాయం గెలిచిందన్నారు. నాయకులు రెడ్డి శేఖర్ రెడ్డి, అబూబకర్, రాకీబ్, గురు, చంద్ర, ఎం.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ల నియామకం



ప్రజాశక్తి- గంగవరం : మండలంలోని కొత్తపల్లి, కీలపట్ల, గంగవరం పంచాయతీలలో నాలుగు వాలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సోమవారం ఆ ఖాళీలను భర్తీ నేపథ్యంలో ఎన్నికైన వాలంటీర్లకు ఇంటర్వ్యూ నిర్వహించి నియామపకపత్రాలు అందజేసినట్లు ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ కొత్తగా నియమించబడ్డ వాలంటీర్లకు వారివారి పరిధిలోని కుటుంబాలలో ప్రతి ఇంటిని సందర్శించి వారి సమగ్ర సమాచారం తెలుసుకొని ప్రభుత్వపథకాల గురించి వివరించి, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు.

ప్రత్యేక అలంకరణలో

కొండ మల్లేశ్వరస్వామి

ప్రజాశక్తి -వెదురుకుప్పం : మండలంలోని మాంబేడు పంచాయతీలో దుద్దే రామానాయుడు కండ్రిగ, అరుణగిరిపై వెలసిన శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లేశ్వరస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేకువజామునే స్వామివారికి అభిషేకాలు చేసి పూలతో సుందరంగా అలంకరించి, భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఉభయదారులుగా దీప్తి, సురేష్‌కష్ణ దంపతులు వ్యవహరించారు. భక్తులకు అన్నదానం చేశారు.

వైభవంగా పవిత్రోత్సవ వేడుకలు



ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాస్వామి ఆలయంలో సోమవారం పవిత్రోత్స వేడుకలను టీటీడీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వేకుజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్యకైంకార్యాలను నిర్వహించారు. పవిత్రోత్సవాలు సందర్భంగా టీటీడీ వేదపండితుడ పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి వారికి వైభవంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. భక్తులకు సర్వదర్శనం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12 నుండి1 గంటల మధ్య వేదపండితులు రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి వారికి పవిత్రసమర్పణ అత్యంత రమణీయంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను పట్టువస్త్ర సుగంధ భరితపుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

పురవీధులలో ఊరేగిన వేణుగోపాలుడు

కార్వేటినగరం శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక పవిత్రోత్సవాలలో భాగంగా సోమవారం ఉభయనాంచారులతో పాటు శ్రీవేణుగోపాలుడుని ప్రత్యేక వాహనంపై ప్రతిష్టించి నగర వీధుల్లో చెక్కభజనలు, కోలాటాలు, మేళతాళాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఏఈవా పార్థసారథి, సూపరింటెండెంట్ రమేష్ బాబు, ఆలయ అధికారి సురేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

మధ్యాహ్నం వరకు సర్వదర్శనం నిలిపివేత

ప్రజాశక్తి - తిరుమల: శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఉదయం 6 నుండి 11 గంటల వరకు ఈ ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటల తరువాత భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఈ కారణంగా నిర్వహించే అష్టదళపాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.

దేశం సుభిక్షంగా ఉండాలనే వరుణయాగం

తిరుపతి సిటి : వరుణయాగంతో రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని, శ్రీవారి ఆశిస్సులతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. శ్రీనివాస మంగాపురం ఆలయంలో అష్టోత్తర శత కుండాత్మక మహాశాంతి వరుణయాగం ముగింపు సందర్భంగా ఈవో ఎవి ధర్మారెడ్డితో కలిసి గోపూజ చేశారు. జెఇఓ వీరబ్రహ్మం, ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Army No: 13937895X, Rank : Hony Nb Sub, Name : Adinarayana Reddy V. (Old Name) S/o Veeraiahgari Nagi Reddy, residing at Kotha Palli, Doddipalli, Piler (Tehsil) Chittoor (District), Andhra Pradesh - 517 214. Here by declare that my name was changed from Adinarayana Reddy V (Old Name) to **VEERAIAH GARI ADINARAYANA REDDY (New Name).**

And

I, **GOVINDAMMA (Old Name)** W/o Army No: 13937895X Rank : Hony Nb Sub Name : Veeraiahgari Adinarayana Reddy, residing at Kotha Palli, Doddipalli, Piler (Tehsil) Chittoor (District), Andhra Pradesh - 517 214. Here by declare that my name was changed from GOVINDAMMA (Old Name) to **VEERAIAHGARI GOVINDAMMA (New Name).**

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : PUTTUR
E.P. No. 35 / 2020
O.S. No. 86/ 2012

Between :
A. Rathna Reddy .... Decree holder
And
A. Gnanamma (died) and others ..... Judgment debtors

NOTICE TO JUDGMENT DEBTOR No.4

To,
J.Dr. 4, B. Ramadevi, W/o Vijayasekhara Reddy,
Nallapalli Village, Settivanathm post,
S.R. Puram Mandal, Chittoor district.
Madam,

Please take notice that the decree holder filed the above E.P.against you and others to send you and others in civil prison for violation of judgment and decree passed by this Hon,ble court in respect of the E.P. schedule property. The said E.P.was posted to 15-09-2023 for your appearance in the above E.P. If you have got any objections you may appear on 15-09-2023 at 10.30 A.M either in person or through your counsel and file your objections. In the event of your failure, the matter will be decided exparte.
Hearing date : 15-09-2023

Sri K. Purushotham, M.A., B.L.,
Advocate for decree holder,
Puttur.

CHANGE OF NAME

I, **UJWALA (Old Name)** W/o Army No: JC- 313650L Rank : Nb Sub Name : Y. Vijaya Sekhar Reddy, residing at Yellelavaripalli, Agraharam, Piler (Tehsil) Chittoor (District), Andhra Pradesh - 517 214. Here by declare that my name was changed from UJWALA (Old Name) to **Y. UJWALA (New Name).**

CHANGE OF NAME

I, **LAKSHMI DEVI (Old Name)** W/o Army No: 1370687F Rank : Havildar Name : Y. Damodara Reddy, residing at 6-6, Surarapu Vaari Palli, Pulicherla (Tehsil) Chittoor (District), Andhra Pradesh - 517 113. Here by declare that my name was changed from LAKSHMI DEVI (Old Name) to **Y. LAKSHMI DEVI (New Name).**

CHANGE OF NAME

I, **SHOBHA (Old Name)** W/o Army No: 14265959X Rank : Naik Name : P. Raveendra Reddy, residing at 7-84, Muntaavaripalli, Vagalla (Post), KV Palli (Tehsil) Chittoor (District), Andhra Pradesh - 517 213. Here by declare that my name was changed from SHOBHA (Old Name) to **P. SHOBHA (New Name).**